

ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులు

ఎమ్మెల్యేకు సన్మానం

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జిల్లా కేంద్రంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామంలో పలువురు రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. వాటిని పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ రూరల్ ఉపాధ్యక్షుడు వినోద్, సభ్యులు డిష్ రాజు, చిన్నా రెడ్డి, ఉదీర్, పెద్ద సాయిలు, జక్కం మహేందర్, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.